TIMES OF VARTHA (08-08-24)maA_times of varha main (13-2).qxd 8/8/2024 6:17 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 08 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 14 | పేజీలు 08 | వెల : 6/-


- వైన్ షాపులను మించిపోయిన బెల్ట్ షాపులు
- మండలంలో బెల్ట్ షాపుల దందా
  మూడు పెగ్గులు.. ఆరు గ్లాసులు
- గల్లిగల్లికో బెల్ట్ షాపులు
- వైన్ షాపుల్లో నిల్..
  బెల్ట్ షాపుల్లో మాత్రం మద్యం ఫుల్
- ఎమ్మార్పీ పై రూ.30 నుంచి రూ.60లు వసూల్

# కిక్కే.. కిక్కు

## బెల్ట్ షాపుల నియంత్రణ ఎక్కడ!







టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నాగారం మండలంలో బెల్ట్ షాపులు జోరుగా సాగుతున్నాయి. పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్టు షాపుల కిక్కు ఫుల్‌గా కనిపిస్తోంది. ఏ గ్రామంలో చూసినా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. దీంతో వయస్సుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. యువత మద్యానికి బానిసై మరణాలకు దిగుతూ నేరస్తులుగా మారి పలు కేసుల్లో చిక్కుకుంటున్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బెల్ట్ షాప్ లో నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. బెల్టు షాపుల్లో అబ్కారీ శాఖ అధికారులకు భారీగా ముడుపులు ముడుతున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు. గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారని సమాచారం తెలిపిన తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పల్లె ప్రాంతాల్లో తండాల్లో, గూడెంలలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపుల నిర్వహణ చేపడుతూ ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇదిలా ఉంటే మరోవైపు బెల్ట్ షాపుల నిర్వాహకులు క్వార్టర్‌పై రూ.40 నుంచి రూ.50 బీర్ల పై రూ.50 నుంచి రూ.60 వరకు అధికంగా వసూలు చేస్తూ దండుకుంటున్నారు.

### వైన్ షాపుల్లో నిల్.. బెల్ట్ షాపుల్లో మాత్రం మద్యం ఫుల్

వైన్ షాపులకు అనుబంధంగా... మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండడంతో వైన్‌షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 60నుండి 90 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయంటే అతిశయోక్తికాదు. తమ టార్గెట్‌గా చేరుకొనేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించే లా వైన్ షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం గుర్తింపు పొందిన లైసెన్స్ వైన్సులలో వినియోగదారులకు మద్యం దొరకడం లేదని మద్యం ప్రియులు చెప్తున్నారు.మద్యం షాపుల్లో మాత్రం బ్రాండెడ్ మద్యం లభిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పట్టణ ప్రాంతాలకు పరిమితమైన మద్యం క్రియలు సైతం గ్రామీణ ప్రాంతాలకు ఖరీదైన మద్యం కోసం పరుగులు తీస్తున్నారు. లక్షల రూపాయలు వేచించి వైన్ షాపుల్లో మందు నిల్వ చేయాల్సి ఉన్న పల్లె ప్రాంతాల్లో బెల్ట్ షాపులకు అధికంగా మద్యం వైన్స్ షాపు నిర్వాహకులు సరఫరా చేస్తూ మద్యాన్ని అధికంగా విక్రయి స్తున్నారని ఆరోపణలు విని పిస్తున్నాయి. అయినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వివరించడం, ఇంత జరుగుతున్న పల్లెల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూపకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఏది ఏమైనా అబ్కారీ శాఖ అధికారులు బెల్టు దుకాణాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించి పుట్టగొడుగుల్లా వెలు స్తున్న బెల్టు షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని యువత, ప్రజలు మద్యానికి బానిస కాకుండా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# వైద్యశాఖ జీవో 33ని సవరించాలి



- ఆ జీవోతో తెలంగాణ బిడ్డలే స్థానికేతరులుగా మారే ప్రమాదం
- అఖిల పక్షం ఏర్పాటు చేయాలి : వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వైద్యారోగ్యశాఖ విడుదల చేసిన జీవో 33ను సవరించాలని వైద్యారోగ్య శాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆ జీవోతో తెలంగాణ బిడ్డలే స్థానికేతరులుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికతను నిర్ణయించేందుకు నిబంధనల రూపకల్పనకు ఒక కమిటీని వేయాలని కోరారు. సమస్య పరిష్కారం కోసం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ అంశంపైనా స్పష్టత లేదనీ, విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచన లేదని విమర్శించారు.

# ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడితో సీఎం బృందం భేటీ

- తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యంపై సంప్రదింపులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర అభివద్ధి ప్రణాళికల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు ప్రపంచ బ్యాంక్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులు అజరు బంగాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు కలిసికట్టుగా రోడ్ మ్యాప్ రూపొందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. స్కిల్ డెవెలప్‌మెంట్, రివర్ ఫ్రంట్, పర్యావరణం, జీవనోపాధి, ఉద్యోగాలు, ఆర్థిక సుస్థిరతతో పాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలన్ని ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయని చెప్పారు. ప్రజలకిచ్చిన మాట ప్రకారం తాము చేపట్టబోయే ప్రాజెక్టులన్నీ యుద్ధప్రాతిపదికన అమలు చేసి తీరుతామని ప్రకటించారు. అన్నింటిలోనూ పారదర్శకతను పాటిస్తామని స్పష్టం చేశారు. ప్రాంతాల వారీగా చేపట్టే ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలు, వాటి అమలును వేగవంతం చేసేందుకు వివిధ విభాగాలకు చెందిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలనే ఆలోచనలను ప్రపంచబ్యాంక్ బృందంతో పంచుకున్నారు. రాష్ట్రంతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి సీఎం అనుసరిస్తున్న సమతుల్య దృక్పథం మంచి ఫలితాలను అందిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ పాలనా తీరును చర్చల్లో పాలుపంచుకున్న ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వరన్ అయ్యర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకష్ణారావు, సీఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభలో 12 సీట్లకు ఉప ఎన్నిక షెడ్యూల్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తొమ్మిది రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాలకు సెప్టెంబర్ 3న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ బుధవారం ప్రకటించింది. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా సహా సిట్టింగ్ సభ్యులు లోక్‌సభకు ఎన్నికైనందున పది రాజ్యసభ సీట్లు ఖాళీ అయ్యాయి. తెలంగాణ, ఒడిశాలో రెండు సీట్లకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ నుంచి కె కేశవరావు కాంగ్రెస్‌లో చేరేందుకు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నుంచి నిష్క్రమించిన తరువాత రాజ్యసభ నుంచి ఇటీవల రాజీనామా చేశారు. ఒడిశాలో బిజూ జనతా దళ్ (బిజెడి) ఎంపి మమతా మొహంతా తన రాజ్యసభ సీటుకు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఇటీవల రాజీనామా చేశారు. గోయల్, సోనోవాల్, సింధియా కాకుండా లోక్‌సభకు ఎన్నికైన ఇతర రాజ్యసభ సభ్యుల్లో కామాఖ్య ప్రసాద్ తాసా (బిజెపి), మిశా భారతి (ఆర్‌జెడి), వివేక్ ఠాకూర్ (బిజెపి), దీపేందర్ సింగ్ హూడా (కాంగ్రెస్), ఉదయన్‌రాజె భోస్లే (బిజెపి). కెసి వేణుగోపాల్ (కాంగ్రెస్), బిప్లబ్ కుమార్ దేబ్ (బిజెపి) ఉన్నారు. రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ ఈ నెల 14న జారీ చేయనున్నామని, నామినేషన్ పత్రాల దాఖలుకు ఆఖరు తేదీ 21 అని ఎన్నికల కమిషన్ తెలియజేసింది. ఒక్కొక్క రాజ్యసభ సీటుకు వేర్వేరు ఎన్నికలు సెప్టెంబర్ 3న జరుగుతాయి. ఫలితాలను ఆ రోజే ప్రకటిస్తారు.

# ఫైనల్ బౌట్‌కు ముందు వినేశ్ ఫొగట్‌పై అనర్హత వేటు

- నిర్ణీత బరువు 50 కిలోలకన్నా 100 గ్రాములు ఎక్కువున్నట్లు నిర్ధారణ
- నిబంధనల ప్రకారమే పోటీ నుంచి తప్పించారన్న వరల్డ్ రెజ్లింగ్ చీఫ్
- స్పందించిన మోదీ.. ఐవోసీ ఎదుట నిరసన తెలపాలని పీటీ ఉషకు సూచన
- వినేశ్.. చాంపియన్లలో చాంపియన్‌వి.. దేశమంతా నీవెంటే: ప్రధాని ట్వీట్
- సాంకేతిక కారణాలతో పోటీ నుంచి తప్పించడం దురదృష్టకరం: రాహుల్
- 12 గంటల్లో బరువు తగ్గించడానికి చేయాల్సిందంతా చేశాం: జట్టు వైద్యుడు
- వినేశ్ అనర్హతకు గురవడం బాధించింది: బ్రిజ్‌భూషణ్ కుమారుడు కరణ్
- పూర్తి విచారణ జరగాలి.. పార్లమెంటు ఉభయసభల్లో విపక్షాల పట్టు



న్యూఢిల్లీ : పారిస్ ఒలింపిక్స్‌లో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ 'ఫైనల్ బౌట్' ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన భారత అభిమానుల గుండెపగిలింది. ఆమెకు స్వర్ణపతకం.. లేకపోతే రజతం ఖాయమని సంబరపడుతున్న వేళ షాక్ తగిలింది. వినేశ్‌పై ఫైనల్ బౌట్ ముంగిట అనర్హత వేటు పడింది. యాభై కిలోల విభాగంలో బరిలోకి దిగిన ఆమె, 50 కిలోలకు మించి 100 గ్రాముల బరువున్నట్లు గుర్తించారు. ఆ వెంటనే.. ఒలింపిక్ కమిటీ ఓ ప్రకటన చేసింది. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిబంధనల మేరకు వినేశ్‌పై అనర్హత వేటు వేస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా ఆమె ఫైనల్ బౌట్‌లోకి దిగే అవకాశమే లేకుండా పోయింది. వినేశ్‌పై అనర్హత వేటు విషయం తెలిసిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. భారత ఒలింపిక్ సంఘం (ఐవోఏ) అధ్యక్షురాలు పీటీ ఉషతో ఫోన్లో మాట్లాడారు. వినేశ్ విషయంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) ముందు భారత్ నిరసనను వ్యక్తం చేయాలని సూచించారు. అయితే వినేశ్ అనర్హతపై పున:సమీక్షించాలంటూ ఐవోసీని ఐవోఏ కోరినా ఫలితం లేకపోయింది. నిబంధనలు అందరికీ ఒకేలా ఉంటాయని, వినేశ్ విషయంలో ఏమీ చేయలేమంటూ వరల్డ్ రెజ్లింగ్ చీఫ్ నెనాడ్ లలోవిక్ స్పష్టం

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-08-2024
2

## ఘనంగా ప్రొ.జయశంకర్ సార్ జయంతి వేడుకలు

### ప్రభుత్వ జూనియర్ కళాశాల రామాయంపేట




టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ హిమజ్యోతి గారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్చార్జ్ పి.బాలా గౌడ్ బాల ప్రకాష్, శ్రీనివాస్, బాబురావు, శ్రీనివాస చారి, యాదగిరి, సురేందర్, ఆంజనేయులు, అశోక్ ,నర్సింలు గౌడ్, సురేష్ గౌడ్, శ్రీశైలం, మస్తాన్ అలీ, యాదగిరి, శ్రీదేవి, మంగ బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న ప్రభుత్వ పాఠశాల కృషి అభినందనీయం..

### బండి రమేష్ కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

### చిన్నతనంలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించేలా కృషి చేయాలి

### జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



మియాపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో యలమంచి ఉదయ్ కిరణ్ యువసేన ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ .బండి రమేష్ ఈ సందర్భంగా విద్యార్థులను ఉదేశించి వారు మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని,విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగా లలో రాణించేలా కృషి చేస్తుందన్నారు. దేశానికి వన్నెతెచ్చేలా విద్యార్థులను తీర్చిదిదలని ఉపాధ్యాయులను కోరారు, అనం తరం ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణను అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు,కృష్ణ గౌడ్, తిరుపతి,తాండ్ర రామచందర్,శ్రీకాంత్,రవి కుమార్, రవిపాటి వెంకటేశ్వరలు,ఆలపాటి శివాజీ రావు, రవి, సత్యం, శరత్, వినయ్, వంశీ, ప్రవీణ్, శేఖర్, సాయి, వాసు, వినోద్, నాని, చిరంజీవి, బాబ్జి, శ్రీనివాస్, విజయ్, సుదర్శన్, సత్యనారాయణ, ప్రసాద్, అనిల్, లోకేష్, పద్మిని, రాంబాబు, సురేష్, నవీన్, శ్రీకాంత్, గణేష్, రాజశేఖర్, బాబు, భాస్కర్, ముఖేష్,ప్రదాన ఉపాధ్యాయురాలు వస్తుందర, యూసుఫ్, మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఎంపిటిసి రమణ కుటుంబాన్ని పరామర్శ

### మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:





బాన్సువాడ మండల దేశాయిపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రమణను, సమీప బందువు నిజామాబాద్ కృష్ణారెడ్డి లను బుధవారం పరామర్శించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బాన్సువాడ మండల దేశాయిపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రమణ మాతృమూర్తి గాండ్ల రామవ్వ(95) నిన్న రాత్రి మరణించడంతో ఈరోజు దేశాయిపేట్ లో రామవ్వ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పోచారం భాస్కర్ రెడ్డి భగవంతుణ్ణి ప్రార్థించారు. నిజామాబాద్ వాస్తవ్యులు కృష్ణారెడ్డి తండ్రి నర్సారెడ్డి నిన్న రాత్రి అనారోగ్యంతో మరణించడంతో ఈరోజు నిజామాబాద్ లో నర్సారెడ్డి బౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యం చెప్పారు.భాస్కర్ రెడ్డి వెంట జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు అంజిరెడ్డి, ఇజాజ్, మాజీ సర్పంచ్ శ్రావణ్, బాన్సువాడ మండల నాయకులు ఉన్నారు.

## రామకృష్ణాపురంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు..

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా గ్రామంలోని రామకృష్ణ పురం పాఠశాలలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ,గ్రామ స్పెషల్ ఆఫీసర్ శివమ్మ , ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి , హై స్కూల్ హెచ్ఎం మాధవిదేవి ,పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీ మురళి కార్యక్రమంలో పాల్గొన్నరు. సత్యవతి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ,గ్రామపంచాయతీ సిబ్బంది ,గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు అనిత,ధమావతి పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఓ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న చేయూతనందించారు. చిలువేరు సంజీవ-నర్సమ్మ దంపతుల కుమార్తె వివాహానికి రూ.10,000ల మొత్తాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,నాయకులు పాశం కృష్ణ, వడ్డెపల్లి రాములు సాగర్,రాసాల వెంకటేష్ ,బాకారం నాగరాజు, శికిలమెట్ల ప్రభాకార్, చిలువేరు వెంకులు,చిలువేరు వెంకటేష్,చిలువేరు జంగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద దంపతులకు పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం...

### లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం



జనగామ జిల్లాలో న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని ఖండిస్తూ నాంపల్లి కోర్టులో లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్యత రాష్ట్ర వ్యవస్థాపకత అధ్యక్షులు లాయర్స్ పోరం పర సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ తరతరాలుగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయి ఒకవైపు కక్షిదారులు దాడి చేస్తే రక్షించవలసిన పోలీసులు కక్షిదారుల కోసం పోరాడుతున్న న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం చాలా దుర్మార్గం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము నిన్న జనగామ జిల్లాలోని న్యాయవాద దంపతులపై పోలీసులు చేసిన దాడిని లాయర్స్ పురంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నము రాబోయే న్యాయవాదుల కోసం రక్షణ చట్టాలు వచ్చేవరకు తీవ్రమైన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర నాయకులు నరేందర్ కురుమ, శ్రీధర్, హనుమంతు , సాంబశివ గౌడ్, అంజయ్య, నాగయ్య, మహేష్ బాబు, విజయ్ అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## లాయర్ దంపతులపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త – వలిగొండ



జనగామలో లాయర్ దంపతులపై పోలీసుల అత్యున్నత చర్యను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) తీవ్రంగా ఖండిస్తూ, తప్పు చేసిన పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజీపీని మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. న్యాయ వ్యవస్థలో భాగమైనటువంటి పోలీస్ వ్యవస్థ జుడిషరీ పరస్పర సహకారం ఉండాలని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీస్ యంత్రాంగం తగిన చర్య తీసుకోవా లని ఆయన కోరారు. ఇటీవల కాలంలో పోలీసులు లాయర్ల మధ్యన పరిపరి దాడులు జరుగు తున్నాయన్నారు. నూతన చట్టాల అమలులో అత్యుత్సాహం చూపిస్తున్నారని ఇది సరికాదని వారు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు విధులు బహిష్కరించి తమ నిరసన తెలియజేశారని యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా అన్ని బార్ అసోసియేషన్స్ నిరస న తెలిపాయని వారన్నారు. ఇలాంటి ఘటన లు పునరావతమైతే తీవ్రమైన చర్యలు ద్వారా ఉంటాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువు సోమయ్య, తడక మోహన్ , పాల్వంచ జగతయ్య సాయి, కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, జీసస్ శ్రీనివాస్, చింతల రాజశేఖర్ రెడ్డి , కోశాధికారి బొడ్డు కిషన్ , ఎండి నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని పునః ప్రారంభించాలని ఎమ్మార్వోకి వినతి..

### కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం...

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ వార్డు కమ్యూనిటీ కార్యాలయంలోని ఆధార్ నమోదు కేంద్రాన్ని పునః ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఖాజా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ బాలానగర్ ఎమ్మార్వో కు వినతి పత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫిరోజ్ గూడ లోని వార్డు కార్యాలయంలో ఆదార్ కేంద్రాన్ని నడిపించారు. గత సంవత్సరం ఆగస్టులో సాంకేతిక పరమైన సమస్య ఏర్పడదంతో ఆధార్ నమోదు ప్రక్రియ నిలిచిపోయింది. కావున ప్రస్తుతం అదే వార్డు కార్యాలయంలో ఆధార్ ప్రక్రియను పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోను కోరారు. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, వికలాంగులకు ఫిరోజ్ గూడ కార్యాలయంలో ఆధార్ నమోదు ప్రక్రియ జరిగిన రోజులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదు. ప్రస్తుతం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో ఒకే ఒక్క ఈ సేవలోని ఆధార్ కేంద్రం ఉన్నందున ఇది మొదటి అంతస్తులో ఉండటం వల్ల గర్భిణీ స్త్రీలు, వృద్ధులు వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ఉదయమే క్యూ లైన్‌లో వేచి ఉంటున్నారు. ఈమేరకు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆధార్ కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ వాసులు కాంగ్రెస్ నాయకులు శివ. రాజు. బీఆర్ఎస్ నాయకులు బి.నాగేందర్ సిపిఎం నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లండి..

### కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

### ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త –బిచ్కుంద



బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని అనంతరం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నదని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగష్టు లోపు రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలు అన్నీ మాఫీ చేస్తున్నామని, రైతుల పట్ల ప్రజా ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారాలు ఇస్తూ సుప్రీంకోర్టులో తీర్పు వచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తుందని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం హర్షించదగ్గ విషమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులు, దళితుల పక్షపాతిగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గడిచిన ఎనిమిది నెలల్లో దాదాపు మూడు నెలలు ఎలక్షన్స్ కోడ్ అమలులో ఉండడం వల్ల కొన్ని పనులు తాత్కాలికంగా నిలిచి పోవడం జరిగిందని, మళ్లీ ఇప్పుడిప్పుడే అన్ని పనులు మొదలుపెట్టామని తెలిపారు. గత పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన హన్మంత్ షిండే నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయకపోగా..కాంట్రాక్టర్లను అధిక కమీషన్ల కోసం ఇబ్బందులు పెట్టడం వల్ల ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జుక్కల్ నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా రాలేదంటే అది కేవలం హన్మంత్ షిండే నిర్లక్ష్యం,అసమర్థతే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రోడ్లు, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, వ్యవసాయం మెరుగుపరచడమే తన ప్రాథమిక లక్ష్యమని పునరుద్ఘాటించారు. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో జుక్కల్ నియోజకవర్గానికి చెందిన ప్రతిభ అనే క్రీడాకారిణికి ప్రోత్సాహం అందిచాలని అసెంబ్లీలో తాను ప్రసంగించిన విషయాన్ని గుర్తు చేస్తూ.. జుక్కల్ నియోజకవర్గంలో ఎటువంటి క్రీడా సౌకర్యాలు లేవనే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు అవ గాహన కల్పించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జునప్ప ,మాజీ ఎంపీపీ సాయన్న ,మండల అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, విట్టల్ రెడ్డి, నాగనాథ్ పటేల్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చందూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌ను పరామర్శ

### నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతురాజు శ్రీనివాస్ కాలు ఇన్ఫెక్షన్‌తో నిజామాబాద్ మనోరమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని భాస్కర్‌రెడ్డి బుధవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చందూర్ గ్రామ పార్టీ నాయకులు సంజీవరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి మనోరమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని వారి దగ్గరకు వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భాస్కర్ రెడ్డితో చందూర్ గ్రామ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి , ఈజాజ్, తదితరులున్నారు.





# బాలిక కుటుంబాన్ని ఆదుకుంటాం..

- బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే...
- బాలికకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేస్తాం..
- 24గంటల్లో నిందితున్ని అరెస్ట్ చేసాం...
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..
- 20వేల ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బాధిత బాలిక కుటుంబాన్ని ఆదుకుంటామని,బాలికకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి భాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ తో కలిసి బోధన్ పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అత్యాచార యత్నానికి గురైన బాలిక కుటుంబాన్ని పరామర్శించారు.స్థానిక అధికారులతో బాలిక కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటన గురించి ఏసీపి శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి బాలిక కుటుంబానికి 20 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. బాలిక కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను అందించారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మైనర్ బాలిక పై రాధాకృష్ణ చేసిన అఘాయిత్యం చాలా బాధాకరమన్నారు. ఎడపల్లి మండలంలో బాలికను ఇంటి వద్ద దించేస్తానని చెప్పి అత్యాచార యత్నానికి పాల్పడడం బాధాకరం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన రాధాకృష్ణను 24 గంటల్లోపే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని, పోలీసులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. బాధిత బాలికకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో ఆమె పేరిట ఒక ఇంటిని కేటాయి స్తామని భరోసా ఇచ్చారు. బాధిత బాలిక పదవ తరగతి వరకు ఉర్దూ మీడియం చదువుకొని నిరుపేద కుటుంబంలో ఉ న్నందున ఆమెకు ఉద్యోగ అవకాశం కోసం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

### కౌన్సిలర్ రాధాకృష్ణకు కాంగ్రెస్‌తో సంబంధం లేదు..

కౌన్సిలర్ గా ఎన్నికైన రాధాకృష్ణ కు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. అనవసరమైన ప్రచారాలు చేస్తూ తెలంగాణ ఛానల్, కొన్ని యూట్యూబ్ ఛానల్స్ లలో వార్తలు వెలువడటం బాధాకరమని, అలాంటి వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. అనవసరమైన ప్రచారాలు చేసి తమపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఆయన వెంట ఏసీపీ శ్రీనివాస్, తహసిల్దార్ విఠల్, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పాషా మొయినుద్దీన్, నాగేశ్వర్ రావు, కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్, శ్రీకాంత్ గౌడ్,దూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాము, హరికాంత్ చారి, విష్ణువర్ధన్ రెడ్డి, తలారి నవీన్, తదితరులున్నారు.



## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ ప్రాజెక్ట్ లెవెల్ లో పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆర్కే లక్ష్మి చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో డాక్టర్ దీపక్ రాథోడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. బిడ్డ పుట్టిన గంట లోపల ముర్రుపాలు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు అమృతం, ముర్రుపాలు బంగారమని వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే తేనె, బర్రె పాలు, పౌడర్ పాలు గాని ఇవ్వడం వల్ల బిడ్డకు జరిగే అనర్ధం గురించి తెలిపారు. ఈ సందర్బంగా 6నెలల పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఆఫీసర్ బిడబ్ల్యు రసూల్ బి, బోధన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపిఓ జానకి, మెడికల్ ఆఫీసర్ సమత, హెల్త్ సూపర్వైజర్ నిర్మల, హెల్త్ డి హెచ్ ఈ ఓ కృష్ణవేణి, ఐకెపి ఎపియం వినోద్, మెప్మా శ్రీనివాస్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాంబాబు, నరేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాధిక, ప్రమీల, శ్రీలత, వనజ, గోపిలక్ష్మి, ఆసియా బేగం, సుమలత, మనీ, సౌజన్య, గంగవేణి, విజయ, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భవతులు, పిల్ల తల్లులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ దనం- పచ్చదనంలో పాల్గొన్న బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలం సోమేశ్వర గ్రామంలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం మహోత్సవంలో బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్ భాగస్వాములయ్యారు. అనంతరం మొక్క లు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడుకునే బాధ్య త మన అందరిపై ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిపి ప్రత్యేక అధికారితో పాటు గ్రామ పెద్దలు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## 13వ వార్డులో స్వచ్ఛ దనం-పచ్చదనం మహోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో బుధవారం స్వచ్ఛదనం-పచ్చదనం మహో త్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలో వాటర్ నిలువున్నచోట ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. అనంతరం పరిసరాల పరిశుభ్రత, మొక్కల ప్రాముఖ్యత గురించి కాలనీ వాసులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రత్యేక అధికారి మధుబాబు, కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆర్. పి. వాణి, వార్డ్ సభ్యులు నాగ లత, రమ్యశ్రీ, సుజాత, మున్సిపల్ సిబ్బంది సతీష్ తో పాటు కాలనీవాసు లు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను అడ్డుపెట్టుకొని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలకు బ్లాక్ మెయల్!

### ఓ విద్యార్థి సంఘం నాయకుడు..!

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



విద్యార్థి సంఘాలు,విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయడం అందరూ అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రైవేటు పాఠశాలలో దోపిడీ, వసతి గృహాలు, సంక్షేమ హాస్టల్, గురు కుల పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలల లో నిర్వాకులు విద్యార్థులకు పౌష్టికాహా రం ఇవ్వకుండా మౌలిక వసతులు కల్పించకుండా బాల బాలికలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వీటిపై విద్యార్థి సంఘాలు పోరాటం సాధించి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తున్నారు. కానీ కొంతమంది విద్యార్థి సంఘాల పేరిట ప్రైవేటు పాఠశాలల యజమానులకు బ్లాక్ మెయల్ చేయడం, వసతి గృహాలు, కస్తూర్బా, గురుకుల, ఆదర్శ పాఠశా లలో నిర్వాహకులకు బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులకు కొంతమంది ఎగబడుతున్నారు. ఓ విద్యార్థి సంఘం నేత ఏకంగా ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన వ్యక్తిని హోటల్ లోకి పిలిపించుకొని రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే మీ పాఠశాలను నడవనివ్వకుండా చేస్తానని హెచ్చరించారు. లేకుంటే జిల్లా, రాష్ట్ర ఉన్నత అధికారులు నాగుప్పెట్లో ఉన్నారని వారి చేత దాడులు చేపిస్తానని హెచ్చరించారు. ఆ విద్యార్థి సంఘం నాయకుడు ప్రైవేటు పాఠశాల నిర్వాకునితో రాయబారాలు చేస్తున్న వీడియో మన దినపత్రిక తన కెమెరాలో బంధించింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కాసాని.తిరుమలి 57,500/, కందిమల్ల.నాగేశ్వరరావు 60,000/, చిర్ర.ఉమా 60,000 జంగిలి. వెంకటలక్ష్మి 22,500/, మల్లెల. త్రివేణి 24,000/, జిలుగు. అప్పమ్మ 30,000/, చిన్న మండ గ్రామానికి చెందిన పర్సగాని. వెంకటేశ్వర్లు 60,000, మొత్తం 314,000 లక్షల రూ.ల విలువగల 7 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాగులవంచ గ్రామపంచాయతీ ఆఫీస్ నందు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన చేశాపాల్గొన్నారు కార్యక్రమంల నాగులవంచ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంభం వీరభద్రం, ఆలస్యం బసవయ్య, మతినేని వెంకటేశ్వర్లు, కంభం నాగయ్య, కొల్లి వెంకటేశ్వర్లు, ఎల్లంపల్లి చిన్నప్ప, కంభం నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.




# వైద్య వృత్తిలో చేసిన సేవలు మరువలేనివి

### జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్యవిభాగం

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ విభాగాల వైద్యులు, అధికారులు, సిబ్బంది వైద్య వృత్తిలో చేసిన సేవలు మరువలేనివని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ అన్నారు. పదోన్నతి, బదిలీపై వెళ్తున్న డాక్టర్లు జిజిహెచ్ నిజామాబాద్ నుంచి సాధారణ బదిలీలు, పదోన్నతులపై వెళ్లిన వైద్యులు, కార్యాలయ ఉద్యోగులు, నర్సింగ్ ఆఫీసర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ నాగమోహన్, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ ఈ ఆసుపత్రి నుంచి బదిలీపై పదోన్నతులపై వెళ్లిన ఉద్యోగుల సేవలు మరువలేనివని, వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని అన్నారు. అదేవిధంగా పదోన్నతి పొందిన వారికి అభినందనలు తెలుపుతూ జిజిహెచ్ కు బదిలీపై వచ్చిన వారికి స్వాగతం పలికారు. ఇందులో భాగంగా జిజిహెచ్ నుంచి బదిలీపై, పదోన్నతి పై వెళ్లిన వైద్యులు, కార్యాలయ సిబ్బంది, నర్సింగ్ ఆఫీసర్లను డాక్టర్ ప్రతిమరాజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందితో కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. బదిలీ, పదోన్నతి పై వెళ్లిన ఉద్యోగులు మాట్లాడుతూ ఈ ఆసుపత్రితో ఉన్న అనుబంధం మరువలేనిదని, ఇక్కడ విధి నిర్వహణలో ఎన్నో అనుభవాలు నేర్చుకున్నామని, ఈరోజు జిజిహెచ్ ను విడిచి వెళుతున్నందుకు ఒక ప్రక్క బాధగా ఉన్నా మరొకపక్క విధి నిర్వహణ బాధ్యత తప్పదని తమ బాధను వ్యక్తపరిచారు. తమకు ఇంతటి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ కు, ఆసుపత్రి సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## బయ్యారం కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన

### విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణి : ఎస్సై తిరుపతి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



బయ్యారం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ విద్యార్థినిలకు సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్,మైనర్ బాలికలకు వివాహాలపై అవగాహన కార్యక్రమమును ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని వాటి వల్ల సైబర్ నేరగాళ్లు స్మార్ట్ ఫోనులకు వచ్చే పలు రకాల యాప్స్ ను చూసుకోకుండా ఓపెన్ చేస్తే మన అకౌంట్ లోని డబ్బులు మనకు తెలియకుండానే దోచేయడం జరుగుతుందని దీనిపై విద్యార్థులకు పేరెంట్స్ పూర్తి అవగాహన చేయాలని కోరారు.విద్యార్థినిలు కష్టపడి చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆంకాంక్షించారు.అదే విదంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉచ్చహాన్ని నింపుతాయని ప్రతి రోజు వ్యాయామం చెయ్యాలని తెలిపారు.విద్యార్థినిలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ స్పెషల్ ఆఫీసర్, పీజీ సిఆర్టి, యూజీ సిఆర్టి,టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్పీ క్యాంప్ హైస్కూల్లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం ఏఆర్పిక్యాంప్ గ్రామంలోని హై స్కూల్లో బుధవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందజేశారు. విద్య బోధన ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో మౌళిక సౌకర్యాలు సమస్యలపై హెడ్మాస్టర్ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంచినీటి సమస్య ఉందని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థులకు మంచినీటి సమస్య రాకుండా ఆర్డబ్ల్యూఎస్ డిఈతో మాట్లాడి బోరు మోటర్ వేయించి చర్యలు తీసు కుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఏఆర్పిక్యాంపు పాఠశాలలో ఆవరణంలో ఉన్న పురాతన పాఠశాలను కూల్చివేసేందుకు ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు తీర్మానం చేసి, కాపీని ఎంఈఓ ద్వారా డీఈఓకి సమర్పించినట్లయితే పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.అనంతరం ఎడపల్లి మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ పులి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించి అంకితభావంతో పనిచేయాలని,కనీసం ప్రతి ఒక్క విద్యార్థికి 75శాతం మార్కులు రావాలని అన్నారు. ఒకొక్క తరగతిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ జడ్పి వైస్ చైర్ పర్సన్ రజితాయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రాంమోహన్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటీ లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కామప్ప, బొబ్బిలి శ్రీనివాస్, రాదాకిషన్ గౌడ్, హన్మంత్ రెడ్డి, సంజీవ్, బలరాం, నారాయణ, క్రిష్ణరావు, సాయికుమార్ రెడ్డి, బాస్కర్ రెడ్డి, ఎల్లయ్యాయాదవ్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
08-08-2024
4

## జిన్నెల వాగును పరిశీలించిన మరిపెడ సిఐ హతీరం



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆకేరు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ సిఐ హతీరం అన్నారు. బుధవారం మండలంలోని పగిడిపల్లి, చిన్నగూడూరు రహదారిపై జిన్నల వాగు పొంగి ప్రవహిస్తుండగా విషయం తెలుసుకున్న మరిపెడ సిఐ హతీరం, సబ్ ఇన్స్పెక్టర్ జె ఝాన్సీ,ఎంపీడీవో రామారావు,మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మితో కలిసి జిన్నెల వాగు వద్దకు వెళ్లి పరిశీలించారు. వాగుకు ఇరుపక్కల టాక్టర్ ట్రక్కులు పెట్టి వాహనాలు మరియు ప్రజలు తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నీటి ప్రవాహాల వెంట ప్రమాదాలు పొంచి ఉంటాయని వరద ఉధృతం తగ్గే వరకు ఎవరు వాగు దాటరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చినగూడూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పాపయ్య, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ హై స్కూల్ లో ఖేలో ఇండియా రైసింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ ప్రోగ్రాం

### కోచ్ లు శ్రీనివాసరావు, సుబ్బారావు పర్యవేక్షణలో నిర్వహణ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర యువజన క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత్ క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఖేలో ఇండియా రైసింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ (కిరీటి) కార్యక్రమం విజ్ఞాన్ పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల చైర్మన్ జయసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ఎంపికలు నిర్వహించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు సంబంధించిన బృందంలోని స్పోర్ట్స్ అథారిటి కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రావు, అథ్లెటిక్స్ కోచ్ సుబ్బారావు పర్యవేక్షణలో నిర్వహించినారు. సుమారు 300 మందికి పైగా విద్యార్థులకు వివిధ అంశాలపై ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మొక్కలు నాటిన పిడి..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



పచ్చదనం, పరిశుభ్రతలో భాగంగా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ శివారులో గల శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద బుధవారం డిఆర్డీఏ పిడి సాయగౌడ్ మొక్కలు నాటారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా విరివిగా మొక్కలు నాటాలని అన్నారు.అనంతరం ప్రముఖ అష్టముఖీ కొనేరులో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు.ఆయన వెంట ఎంపీడీఓ శంకర్, ఏపీఎం శ్రీవాణి, సెక్రెటరీ ప్రేమదాస్, టిఏలు జ్యోతి, జ్యోతి, ఉపాధిహామీ సిబ్బంది, ఉన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు బాధ్యతలు పంచుకోవాలి..

**టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్**



.అడవుల విస్తీర్ణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతలను పంచుకొని, మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ, చెట్లుగా పెంచాలని, ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే, పైడి రాకేష్ రెడ్డి అన్నారు. బుధవారం మాక్లూర్ మండలం అర్బన్ పార్క్ ఏరియాలో,అటవీ శాఖ అధికారులతో, బిజెపి నాయకులతో కలిసి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ప్రతి ఒక్కరూ ఈ ఐదు రోజులపాటు స్వచ్ఛ దనం- పచ్చదనం కార్యక్రమంలో విరివిగా పాల్గొంటూ, పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు, భావితరాల బాగు కోసం మొక్కలు నాటి వాటి పెంపకాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్,బిజెపి మండల అధ్యక్షుడు రామావత్ సురేష్ నాయక్, జిల్లా బిజెపి ప్రతినిధి గంగోని సంతోష్, బిజెపి నాయకులు వినోద్ , ఆర్మూర్ అటవీశాఖ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ రేంజ్ అధికారులు అశోక్, సుధాకర్, శ్రీదేవి, ఎఫ్ఎస్ఓ గణేష్, ఎఫ్ బి ఓ లు రజిత, సంగీత, సుశీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాను పరిశీలించిన ఎమ్మెల్యే..

### ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల భర్తీకి కృషి చేస్తున్నాం...

### రోగుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి

### ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కాలనీలో గల బస్తీ దవాఖానాను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. బస్తీ దవాఖానాల ద్వారా అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు. వర్షా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున కాంగ్రెస్ పార్టీ కొన్ని రకాల మందులను రోగులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కౌన్సిలర్లు మీర్ నజీర్ ఆలీ, తూము శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, దూప్ సింగ్, ఇమ్రాన్, పట్టణ అధ్యక్షులు పాషా మొయినుద్దీన్, కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తన స్వంత నిధులతో విద్యార్థులకు కిట్లు పంపిణి

### చదువులో రాణించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : కృష్ణా రావు



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్లోని వివేక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన స్వంత నిధులతో పిల్లలకు బుక్స్, స్టేషనరీ, వాటర్ బాటిల్స్ కూడిన బ్యాగులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, స్కూల్ ప్రిన్సిపాల్ సృజనతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి, వివేక్ నగర్ అధ్యక్షులు ముత్యపాగ శ్రీనివాస్, కార్యదర్శి అనిల్ కుమార్, నాయకులు, స్థానికులు, అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా వీడీసీసీ రోడ్డు పనులను, జీహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలన

### కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి..

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ లో నూతనంగా వీడీసీసీ రోడ్డు పనులను జీహెచ్ ఏం సి అధికారులతో కలిసి పరిశీలించిన బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నవజీవన్ నగర్ లో దాదాపు అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరిగింది ఈ యొక్క రోడ్డు పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ సిద్ధంగా ఉండే కానీ ఫ్యాన్ ల తయారీ పరిశ్రమలు ఎక్కువ ఉన్నందుకు స్థానిక పరిశ్రమల యాజమాన్యం వారి పరిశ్రమకు చెందిన వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని రోడ్డు వేయడానికి 2 నెలలు గడుపు కోరడం జరిగింది దానికి కార్పొరేటర్ స్పందిస్తూ ఫ్యాన్ల తయారీ సీజన్ వరకు గడుపు ఇవ్వడం జరిగింది.. సీజన్ ముగియడంతో రోడ్డు పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఏం సి ఏఇ మొహమ్మద్ రషీద్ ,వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, బీఆర్ ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, నాయకులు డి. కృష్ణామూర్తి, రమేష్ నాయుడు, వెంకట్ రెడ్డి,రంగంపేట్ శ్రీనివాస్, వెంకట చారి,కాలనీ అధ్యక్షులు అరుణ్ కుమార్ స్థానికులు పాల్గొనడం జరిగింది..

## సైబర్ నేరాలపై అవగాహన..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



జిల్లా పోలీస్ శాఖ కళ బృందం ఆధ్వర్యంలో షీ టీం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు బుధవారం ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాన్సువాడ సిఐ కృష్ణ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా లో జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తుల తో జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో బాన్సువాడ షీ టీం ప్రతినిధులు, ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు, పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులదే

### గర్భం దాల్చినప్పుడు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలతోనే దివ్యాంగ పిల్లల పెరుగుదలలో లోపాలు

### అలాంటివారిని ఆరు, ఏడు సంవత్సరాల వరకు గమనించి సరైన వైద్యం, పోషణ అందిస్తే మామూలు స్థాయికి వచ్చే అవకాశాలు

### మానసిక దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో వైద్య నిపుణులు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




తమ పిల్లల బాగోగులు, ఆయురారోగ్యాలతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసే బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులదేనని పలువురు వైద్య నిపుణులు సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థ స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో మినిస్టర్ ఆఫ్ సోషల్ జస్టిస్ ఆండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ప్రోద్బలంతో మానసిక దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, సీనియర్ వైద్యనిపుణులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ వోజ్జల సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు, సంపూర్ణ ఆరోగ్యం, ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరి ప్రోత్సాహంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అయితే ముఖ్యంగా దివ్యాంగ పిల్లలు ఎదుగుదలకు వారిలో శరీర రుగ్మతలతో మానసిక స్థితి లేకపోవడానికి ముఖ్య కారణం మహిళ గర్భం దాల్చినప్పుడు మత్తు పదార్థాలు గానీ చెడు వ్యసనాలు, సరైన పోషకాహార విలువలు గల ఆహారం తీసుకోకపోవడం వల్ల వారిలో ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల మానసిక శారీరక దృఢంగా ఎదగాలంటే సరైన పోషకాహారాలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడి కేంద్రాల ద్వారా, ఆశా వర్కర్ల ద్వారా ఎన్నో రకాలుగా మంచి ఆహారం అందిస్తుందన్నారు. కొద్దిమంది చెడు వ్యసనాలు తీసుకోవడం వల్ల కొందరు మానసిక, శారీరక దృఢత్వం లేకపోవడం లాంటి రుగ్మతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలా పుట్టినప్పుడు కూడా వెంటనే ఐదు నుంచి ఆరు, ఏడు సంవత్సరాల వరకు పిల్లల నడవడిక గమనించి సరైన వైద్యం, పోషకాహారం ప్రోత్సహించినప్పుడు వారు మామూలు స్థాయికి వచ్చే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని వారు వివరించారు. ఎంతోమంది దివ్యాంగులు సైతం ఉన్నత స్థాయిలో రాణించారని, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, స్నేహ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవల ద్వారా ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని వారు తెలిపారు. అనంతరం న్యూరో సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఏదైతే తల్లి గర్భం నుంచి శిశువు జన్మించినప్పుడు నరాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి వారికి సరైన వైద్యం అందించినట్లయితే వారు మామూలు స్థాయికి రావచ్చని చెప్పారు. అయితే ఎక్కువగా పిల్లల్లో ఎక్కువగా చురుకుదనంగా ఉండడం, లేకపోతే ఒంటరిగా ఉండడం, అలాగే నరాల బలహీనతతో ఉండడం లాంటివి జరుగుతూ ఉంటాయని ఆయన తెలిపారు. అయితే ఇటువంటి పిల్లలకు ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తున్న పక్షవాతం లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్షవాతం అనగానే భయపడాల్సిన అవసరం లేదని, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఒకప్పుడు పక్షవాతం అంటే వైద్యం అనేది లేని పరిస్థితి ఉండేదన్నారు. అలాగే నవజాత శిశు వైద్య సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ సాధన మాట్లాడుతూ మహిళా గర్భం దాల్చిన సమయంలో తీసుకునే పౌష్టికాహారం, చెడు వ్యసనాల వల్ల పిల్లలు మానసిక రుగ్మతలకు, నరాలకు సంబంధించిన వ్యాధుల బారిన పడే ఆస్కారం ఉందని తెలిపారు. పిల్లలు అలా పుట్టారని వదిలించుకోవాలని చూడడం, లేదా పట్టించుకోకుండా ఉండడం ద్వారా పిల్లలు మరింత అనారోగ్యాల బారిన పడే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఎప్పుడైతే పిల్లల్లో మనం అనారోగ్య లక్షణాలు గుర్తించినట్లయితే, అందుకు అనుగుణంగా వైద్యం తీసుకున్నట్లయితే పిల్లలు మరలా మామూలు స్థాయికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నవజాత శిశు వైద్య సూపర్ స్పెషాలిటీ వైద్యులుగా స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగ పిల్లలకు తమ విజయ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తామని వారు తెలిపారు. ఇదిలా ఉండగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ వికాస్ మాట్లాడుతూ పిల్లలు అనారోగ్యంగా పుట్టడానికి తల్లిదండ్రులు కూడా కారకులేనని చెప్పారు. ఎప్పుడైతే పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటామో అప్పుడు వారు ఉన్నతంగా ఎదగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కార్పొరేటర్ మీసాల సవిత శ్రీనివాస్ రావు, మ్యాజిక్ షో రంగనాథ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళాబృందం ద్వారా అవగాహన




**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

విద్యార్థులకు పోలీస్ కళావృదం ద్వారా అవగాహన కల్పించారు.గంజాయి మాదక ద్రవ్యాలకు దూరంగా యుండాలని, నిజామాబాద్ పోలీస్ కమిషనార్ కల్మేశ్వర్ సింగవార్ ఐపిఎస్, ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళాబృందం, మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాటిక, పాటలతో అవగాహన కల్పించారు.ద్విచక్రవాహన దారులు, హెల్మెట్ బరువుకాదు బాధ్యత అని ధరించాలని.రోడ్డు భద్రతానియమాలు పాటించాలని తెలియజేశారు.అంతేకాకుండా మహిళల భద్రతకోసం షీ టీం భద్రతకల్పిస్తుందని, కంప్యూటర్ యుగంలో కూడా మంత్రాలు అనే మూఢనమ్మకాలు నమ్మవద్దని. అత్యవసర సమయములో 100 నంబర్ కు డయల్ చేయాలని, షీటీం ఫోన్ నంబర్ 8712659795 ను వినియోగించుకోవాలని, పోలీసు కళాబృందం నాటకం, పాటల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు. కార్యక్రమములో మాక్లూర్ ఎస్ ఐ ఇంచార్జ్ గంగాధర్,కానిస్టేబుల్స్ విక్రమ్, భాష,శేఖర్,సీత, కాళశాల ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-08-24]maA_times of varha main (13-2).qxd 8/8/2024 6:17 AM Page 5





# అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర నేసిన ఘనత చేనేతలది

**ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ నేతన్నల బతుకులు మారడం లేదు**

**చేనేత కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ**

**చేనేత దినోత్సవం సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఒక చీరను అగ్గిపెట్టెలో మడత పెట్టి ఉంచే విధంగా తయారు చేసిన ఘనత చేనేతలదే అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల సన్మానకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆనాడు భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేతని గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. విదేశీ వస్తువుల బహిష్కరించి స్వదేశి వస్తువుల వాడకంలో కూడా చేనేత కార్మికులు ముఖ్య పాత్ర పోషించారని, అగ్గిపెట్టెల్లో పట్టే పట్టుచీరలు నేసిన ఘనత మన చేనేత కార్మికులదని అన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక నరేంద్ర మోదీ స్వదేశి వస్తుల వాడకం పై ప్రతేక దృష్టిపెట్టి వారిని ప్రోత్సాహించే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, చేనేత కార్మికుల త్యాగాలను, వారి శ్రమను గుర్తించిన నరేంద్రమోదీ 2015 ఆగస్టు 7న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో భారతదేశ జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రారంభించి భారత చేనేత లోగోను ఆవిష్కరించడం తోపాటూ ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారని వివరించారు. ఆ సందర్భంగా 2012 - 14 సంవత్సరాల్లో చేనేత రంగంలో ప్రతిభ కనబరిచిన 72మందికి అవార్డులు అందజేయగా వీరిలో 16 మందికి సంత్ కబీర్ పురస్కారాలు ప్రదానం చేశారని వివరించారు. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా చేనేత అన్నల బతుకులు మారడం లేదని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో చేనేతలకు పని కల్పిస్తామని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా చేనేతలకు చేతినిండా పని కల్పించాలని విజ్ఞప్తి చేసారు. చేనేత కార్మికులకు తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిజామాబాదు అర్బన్ లో ఉన్న చేనేత మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షుడు, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరు నాగరాజు, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, మేక విజయ, జడ్పిటిసి రెంజల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామ కృష్ణ, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస్టర్ శంకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి రచ్చ సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇప్పకాయల కిషోర్, చేనేత సహకార సంఘము ఉపాధ్యక్షుడు సత్య పాల్, అసంబ్లీ కన్వీనర్ గిరిబాబు, నాయకులు కృష్ణ, పల్నాటి కార్తీక్, వెంకటేష్, ఎర్రమ్ గుట్ట లక్ష్మణ్, వీరేందర్, మారుతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దివ్యాంగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని, అందుకు నియోజకవర్గంలోని అన్ని మండలాల దివ్యాంగులు తమ సహాయ సహకారాలు అందించాలని తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా కమిటీ అధ్యక్షులు భద్ద సాయిలు, ప్రధాన కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ దివ్యాంగులను కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన నూతన కమిటీ చర్చ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సభ్యుల కార్యాచరణ పొందించుకొని దివ్యాంగుల సమస్యలపై పోరాటం మరింత ముందుకు వెళ్లాలని, నిరంతరం దివ్యాంగుల సమస్యలపై పోరాటం చేయాలని, దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు ఎదురైన వారి తరఫున నిలబడి వారికి అండగా ఉండాలని, తదితరు అంశాల పైన తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షుడు బద్ద సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పెద్దోళ్ల ముత్యం, కార్య నిర్వాహక కార్యదర్శులు అబ్బవ్వ, జమున, చంద్రమోహన్, సభ్యులు కలీం, మంజుల, శేఖర్, అర్బన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల రజిత, ఉపాధ్యక్షురాలు భాను, సహాయ కార్యదర్శి ప్రమీల, మాక్లూర్ మండల అధ్యక్షుడు చెరుకు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారోత్సవాల పోస్టర్లను అడిషనల్ కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో తల్లిపాల వారోత్సవాల పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారిణి యస్. కే. రసూల్ బి, డిచ్ పల్లి ప్రాజెక్ట్ సి డిపి వో స్వర్ణలత, నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ సిడిపివో జి. నందిని, సూపరింటెండెంట్ ఇందిరా, సీనియర్ అసిస్టెంట్ పద్మారాణి, కార్తీక్, ఐసిడియస్ సూపర్ వైజర్లు శ్రీ ప్రియ, మంజుల,డి హెచ్ ఈ డబ్ల్యూ, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ ద్వారా ఆయకట్టుకు నీటి విడుదల.




టైమ్స్ అఫ్ వార్త-మెండోరా

బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ద్వారా ఆయకట్టుకు బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గేటు ఎత్తి నీటి విడుదల ప్రారంభించారు కాకతీయ. లక్ష్మి కాల్వల ద్వారా నీటిని దిగువకు వదిలారు రైతుల ఉద్దేశించి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 15 రోజుల క్రితమే కాల్వ ద్వారా నీటిని విడుదల చేయవలసి ఉన్న కావాలని ప్రభుత్వం ఆలస్యం చేసిందని ఆరోపించారు. రైతులకు నీళ్లు ఇచ్చే విషయంలో రాజకీయాలు... తగదని వ్యాఖ్యానించారు రాజకీయ పార్టీల మధ్య రైతన్నలు నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు బాల్కొండ నియోజకవర్గం పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## వినికిడి సమస్యతో బాధపడుతున్న బాలునికి రూ.5 లక్షల ఎల్ఓసి అందజేత

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండలం వాయిలపెల్లి,గ్రామానికి చెందిన జక్కర్తి వరుణ్ తేజ్,తండ్రి బిక్షం వినికిడి సమస్యతో బాధప పడుకున్నాడు.ఈ విషయాన్ని విషయం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలియజేశారు.ఆయన బాలుని వైద్య ఖర్చులకోసం ఎల్ఓసి ముందస్తు దవఖాన ఖర్చులకొరకై బాలుడి పూర్తి చికిత్స కోసం 5 ఐదు లక్షల రూపాయలు ఎల్ఓసిని అందజేశారు.ఈ కార్యక్రమంలో చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఈటెల రాజేందర్ ని కలిసిన తెలంగాణ రాష్ట్ర బీసీ నేతలు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎంపీ ఈటెల రాజేందర్ ని ఢిల్లీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, రాష్ట్ర కార్యనిర్రక అధ్యక్షులు జి బ్రహ్మేంద్ర, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ కలవడం జరిగింది..

## ఎస్డిఎఫ్ 2023 - 24 నిధులను కార్పొరేషన్ కు కేటాయించాలి

**ఎన్నుకోబడిన కార్పొరేటర్ల ద్వారా ప్రతిపాదనలు తీసుకోవాలి, ఓడిపోయిన/ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నుంచి కాదు**

**మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా అభివృద్ధి కోసం విడుదల చేసిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 2023 - 24 నిధులను మున్సిపల్ కార్పొరేషన్ కోసం కేటాయించాలని కార్పొరేటర్, మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నందున ఆ నిధులతో వివిధ డివిజన్లలో చేపట్టనున్న రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణాలు, కమ్యూనిటీ హాల్ తో పాటు ఇతర నిర్మాణాల పనులను మున్సిపల్ కార్పొరేషన్ కు కేటాయించకుండా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కు కేటాయించడం సరైన పద్ధతి కాదన్నారు. అంతేకాకుండా ఒక ఐఏఎస్ స్థాయి అధికారి కమిషనర్ గా, పటిష్టమైన ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మున్సిపల్ కార్పొరేషన్ కు ఉందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 2023 - 24 నిధులను కార్పొరేషన్ కు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ప్రజల చేత ఎన్నుకోబడిన కార్పొరేటర్ల ద్వారా ప్రతిపాదనలు తీసుకోవాలి కానీ ఓడిపోయిన కార్పొరేటర్లు లేదా కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తల నుంచి ప్రతిపాదనలు తీసుకోవడం సరైనది కాదన్నారు. ఆ విధంగా వ్యవహరించడం సరికాదని ప్రజాప్రతినిధులను అగౌరవపరచకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు న్యాలం రాజు, ఎర్రం సుధీర్ కుమార్, మాస్టర్ శంకర్, ఆకుల హేమలత, సాధుల స్థాయి వర్ధన్, వెల్డింగ్ నారాయణ, మాయావర్ సాయిరాం, విజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి ఏఎన్ఎంగా హేమలత



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఏఎన్ఎం గా హేమలత బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కోడూరు సాయగౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బురిగారి సిద్ధ గౌడ్, బండి రవీందర్ గౌడ్, ఎండి స్మైల్, ఏఎన్ఎం స్వరూప, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## తానకలాన్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పై చర్యలు తీసుకోవాలి

**ఈయన కారణంగానే 140 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాల 35కు పడిపోయింది**

**హెచ్ఎం ను బదిలీ చేయని పక్షంలో పాఠశాల మూతపడే ప్రమాదం ఉంది**

**ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈఓ కు ఫిర్యాదు చేస్తూ వినతి అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎడపల్లి మండలంలోని తానాకలన్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో డీఈఓ కు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దామా సునీల్ మాట్లాడుతూ ఎడపల్లి మండలం తానాకాలన్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ప్రవర్తన దురుసుగా ఉందని, సమయపాలన పాటించకుండా ఉండేవారని, గతంలో ఈయన ప్రవర్తన వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారని ఆరోపించారు. మంచినీరు సదుపాయం కల్పించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నా చేసిన క్రమంలో ఆయనను వేరే పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపించారని అన్నారు. గతంలో ఈ పాఠశాలలో 140 మందికి పైగా విద్యార్థులుంటే ప్రస్తుతం వారి సంఖ్య 35 మందికి పడిపోయిందని, దానికి కారణం ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కారణమని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా చైన్ సిస్టం పేరుతో రూ.2000లు కడితే రూ.50,000లు సంపాదించవచ్చని తల్లిదండ్రులను మోసం చేశారని, విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా చేసి నెల రోజులు గడవకముందే ఆయన మళ్లీ తానాకలాన్ పాఠశాలలో విధులు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనను వేరే పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపించాలని, లేనిపక్షంలో అక్కడ చదువుతున్న విద్యార్థులు పక్క గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. దీని కారణంగా ఆ పాఠశాల మూతపడే ప్రమాదం ఉందన్నారు. కావున విద్యార్థుల జీవితాలను దృష్టిలో ఉంచుకొని ఆయనను వేరే పాఠశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, జోనల్ ఇన్చార్జి దుర్గా దాస్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
08-08-2024



## ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల వసతి గృహంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఆశ్రమ పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఇద్దరు విద్యార్థులు జ్వరం ఉన్నట్లుగా గుర్తించి వారికి ఆర్డిటి,బిఎస్,నిర్వహించారు. అలాగే మైనర్ ఎలిమెంట్స్ చికిత్స,సీజనల్ వ్యాధులు,వ్యక్తిగత పరిశుభ్రత,పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు మహార్పదార్థాలు స్వీకరించే ముందు తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు.వర్షాకాలంలో బయట లభించే ఆహార పదార్థాలు తినక పోవడమే మంచిదన్నారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి సూచించారు.ఈ కార్యక్రమంలో వసతిగృహం వార్డెన్ సునితా,సూపర్వైజర్స్ పూర్ణ, సుమతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీను,ఏఎన్ఎం పుల్లమ్మ,రాధ,ఆశా రుక్మిణి,పాఠశాల పాల్గొన్నారు.

# నేతన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండ

### బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

1905లో విదేశీ వస్త్రాలు వద్దు, స్వదేశీ వస్త్రాలు ముద్దు అంటే చేపట్టిన ప్రజా ఉద్యమానికి గుర్తింపుగా నేడు జాతీయ చేనేత ఉద్యమం దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. నేతన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సమస్యలను కూడా పరిష్కరిస్తుందని మీలాయిలే వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రాయగిరి క్రాస్ రోడ్ నుండి యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేనేత కార్మికులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి ఆయన నాయకత్వం వహించారు. బుధవారం జాతీయ చేనేత దినోత్స వం పురస్కరించుకొని రాయగిరి క్రాస్ నుండి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు చేనేత కార్మికులతో భారీ ర్యాలీని భువన గిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగేలతో కలిసి ప్రారంభించారు. కలెక్టరేట్లో చేనేత కార్మికులు, నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ పాల్గొని మాట్లాడుతూ చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా వుంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేసేందుకు తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారమ య్యే విధంగా కృషి చేస్తానన్నారు. 1905లో విదేశీ వస్త్రం వద్దు స్వదేశీ వస్త్రం ముద్దు అంటూ ఉద్యమం చేపట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.2015 ఆగష్టు 7 నుండి



జాతీయ చేనేత దినోత్సవాన్నీ ప్రభుత్వం జరుపుకుంటున్నదని తెలిపారు. అగ్గిపెట్టెలో పట్టే చీరలు నేసిన నేతన్నలు పస్తులుం దకూడదని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన అన్నారు. బతుకమ్మ చీరల బకాయిలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. నేతన్నలకు సబ్సిడీలతో పాటు ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం దృష్టికి తాను తీసుకెళ్తామని, బయట రాష్ట్రాల మాదిరిగానే నేతన్నలకు లబ్దిచేకూర్చేలా కృషి చేస్తామని, జి.ఎస్.టి. తగ్గించేలా కృషి చేస్తామని తెలిపారు, నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వారి ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మనుషు లు వేసుకునే వస్త్రాలను ఇస్తున్న నేతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రపతి పోచంపల్లి సందర్శనకు వచ్చినప్పుడు ఏర్పాటు చేసిన చేనేత కళల స్టాల్స్ అద్భుతంగా వున్నాయని, ఆ చీరలపై వారి కష్టం కన్పించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాతో 60 లక్షల మంది రైతులకు 31 వేల కోట్లతో మేలు చేసిందని, రాష్ట్రం మొత్తం మీద 2 లక్షల నేతన్నల కుటుంబాలు ఉంటాయని, వీరికి కూడా నేతన్న భరోసాకు కృషి చేస్తామని తెలిపారు. తయారీ చేసిన వస్త్రాలను 30 శాతం ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చూస్తామని, పోచంపల్లికి హ్యాండ్లూమ్ టెక్నాలజీ తెస్తామని, నేతన్నల సమస్కలను పరిష్కరించి మేలు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ... చేనేత వృత్తి కాదు ఒక సంస్కృతి అని, స్వదేశీ ఉద్యమంతో ఊపం దుకున్న చేనేత కళా సంస్కృతిని ఒక తరం నుండి ఇంకొక తరానికి అందిస్తూ కాపాడుతున్నారని అన్నారు. ప్రధానమంత్రి చేనేత ముద్ర లోన్ యోజన క్రింద బ్యాంకుల ద్వారా అర్హత కలిగిన 228 చేనేత కార్మికులకు ఒక కోటి 14 లక్షలు ఋణా లు మంజూరు చేయడం జరిగిందని, జాతీయ చేనేత అభివృద్ధి పథకం క్రింద జిల్లాలో 7 చేనేత క్లస్టర్స్ మంజూరు అయ్యాయ ని, ఈ క్లస్టర్స్ ద్వారా మొత్తం 1755 మంది లబ్దిదారుల కొర కు 9 కోట్ల 72 లక్షలు మంజూరై 3 కోట్ల 48 లక్షలు విడుదల కాబడి చేనేత కార్మికులకు మగ్గాలు, పరికరాలు అందించ బడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో చేనేత సొసైటీల ప్రతినిధులు గర్దాసు బాలయ్య, పిల్లలమర్రి శ్రీనివాసులు, దుడుక ఉప్పలయ్య చేనేత రంగం పరిస్థితులపై మాట్లాడారు. కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో నేతన్నకు చేయూత, నేతన్న బీమా చెక్కులను అందించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. చేనేత కళను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టరు కామిల్ అహ్మద్, చేనేత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి సమతౌల్యం మొక్కల పెంపకంతోనే సాధ్యం

### నిర్మల హృదయ స్కూల్ హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ సరిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మొక్కలు మానవాళి క్షేమ కారకాలు, ప్రకృతి సమతౌల్యం మొక్కల పెంపకంతోనే సాధ్యమని నిర్మల హృదయ స్కూల్ హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ సరిత అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడడంతోపాటు పచ్చదనాన్ని పెంపొందించినప్పుడే మానవాళి ఎంతో ఆరోగ్యవంతులుగా ఉంటారని సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నిర్మాల హృదయ పాఠశాలలో ఎన్సిసి కేడేట్ లు ఎంతో ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సరిత, ఎన్సిసి ఆఫీసర్ (ఏఎన్ఓ) ప్రమీల, పాఠశాల పి ఈ టీ మురళీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నల్లా బ్యాడ్జీలతో న్యాయవాదుల నిరసన

### ప్రత్యేక న్యాయవాద వృత్తి రక్షణ చట్టం ఏర్పాటుకు డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జనగాం న్యాయవాది దంపతులు గద్దల అమృత రావు, గద్దల కవితా రావులపై లపై పోలీసుల దాడి నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపుమేరకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై జిల్లా కోర్టు ప్రధాన గేటు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నిరసన ఉద్దేశించి నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద దంపతులపై జనగాం పోలీసులు అకారణంగా దాడి చేసి హింసించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విధి నిర్వహణలో కేసుల వివరాలు తెలుసుకునేందుకు వెళ్లిన న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం హేమమైన చర్యని, అందుకు బాధ్యులైన పోలీస్ అధికారులు సీఐ, ఎస్ఐ, కానిస్టేబుల్ లను తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేయాలని, సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా సిద్దిపేట కొత్తగూడెం భద్రాచలం సిరిసిల్ల జిల్లాల్లో న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం అక్రమ కేసులు మరణించడం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహించడం శోచనీయమని, న్యాయవాదులకే రాష్ట్రంలో రక్షణ కరువైందని, రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల దాడిలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాద వృత్తి నిర్వహణ గౌరవప్రదంగా ఉండేందుకు న్యాయవాదుల ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి. రాజు, ప్రధాన కార్యదర్శి వసంతరావు, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, న్యాయవాదులు ధోన్పాల్ సురేష్, నరేందర్ రెడ్డి, పరుచూరి శ్రీధర్, బిట్ల రవి, నారాయణ, పులి జైపాల్, పుణ్య రాజ్, గోవర్ధన్, సత్యనారాయణ గౌడ్, హనుమంత్ రెడ్డి, గణేష్, బిక్షపతి, చెన్యా నాయక్, అంజలి, మాణిక్ రాజ్, ఆశా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నా పిల్లల ను నాకు అప్పగించండి

### జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేసిన బాధితుడు



టైమ్స్ ఆఫ్ వార్త-మోతె

కోదాడ మోతె బుధవారం నా పిల్లలను నాకు అప్పగించండి అంటూ. సూర్యాపేట జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేసిన. బాధితుడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం. గై గొల్ల పల్లి గ్రామానికి ,చెందిన జిల్లా విజయ్ కుమార్. ఒక ప్రకటనలో తెలిపారు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, మోతె మండలం ఉర్లుగొండ గ్రామానికి .చెందిన మలకల పల్లి నాగయ్య కూతురు ,జిల్లా పద్మ అయిన నా భార్య కు ఇద్దరు అబ్బాయిలు .కాగా 2023 ఏప్రిల్ 14 న వ్యక్తి గత కారణాల తో. ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకోవడం తో. అత్త మామ, బామ్మర్ది లు కలిసి నాపై .తప్పుడు కేసులు పెట్టీ జైలు లోపెట్టారు, సుమారు ముప్పై రోజుల తరువాత పోస్టుమార్టం .రిపోర్ట్ లో తనకు తాను గా ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు ,రావడం తో. నన్ను బెయిల్ పై విడిదల చేశారని .అప్పటి నుండి నా పిల్లలను నా వద్దకు రాకుండా చేస్తున్నారని. మా మామ మరియు బామ్మర్ది లు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ. నా కుమారుల లను ,నా వద్దకు రాకుండా చేస్తున్నారని. ఆవేదన వ్యక్తం చేశారు .ఖమ్మం జిల్లా సి డబ్లూ సి వారికి. పిర్యాదు చేయడం తో. పిల్లలను తండ్రి వద్దకు చేర్చాలని నోటీసులు ఇచ్చారనీ అయిన నోటీసులు పట్టించుకోవడం లేదని బోరున విలపించాడు. సూర్యాపేట జిల్లా కు చెందిన సి డబ్ల్యూ సి కి పిర్యాదు చేయగా .సూర్యాపేట జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేయాలని కోరారనీ తెలిపారు. సుమారు పది సంవత్సరాల వయస్సు కలిగిన నా కుమారులను నాకు అప్పగించి నాకు న్యాయం చేయాలని పిల్లల ఎదుగుదలకు .విద్యా కు సహకరించాలని వేడుకుంటున్న బాధితుడి మొర ఆలకించే నాథుడి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు.

## విద్యుత్ వినియోగదార సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు

### - చైర్మన్ వేణుగోపాల్ చారి నీ కలిసి సమస్యలు విన్నవించిన వినియోగదారులు

### - సదస్సు విజయవంతం కావడంతో అధికారులు హర్షం




టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నార్త్ అండ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం చంద్రుగొండ రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (లోకల్ కోర్టు) ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎన్పీడీసీఎల్ చైర్ పర్సన్ ఎన్.వి వేణుగోపాల చారి, ముఖ్యఅతిథిగా పాల్గొని వినియోగదారుల నుంచి నేరుగా సమస్యలను స్వీకరించి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్పందిస్తున్నారని చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి పలు సూచనలు చేశారు. మెంబర్ టెక్నికల్ కె రమేష్, మెంబర్ ఫైనాన్స్ ఆర్ చరణ్ దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎన్ నరేందర్, ఎస్ ఏ ఓ ఈ మురళి, డీఈవో జే రాంబాబు, ఏడిఈ ఎండి యాసిన్, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు, మండలాల ఏఈలు ఎంఎల్ నరసింహారావు, తరుణ్, సతీష్, కిషన్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రగ్స్ ను అరికట్టాలి

### పి.డి.ఎస్.యూ , పివైఎల్ ఆధ్వర్యంలో డీసీపీ కోటేశ్వరరావుకు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లాలో డ్రగ్స్, ఇతర మార్గద్రవ్యాలను అరికట్టాలని విద్యార్థి యువజన సంఘం నాయకులు జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా డిసిపి కోటేశ్వరరావుకు విద్యార్థి, యువజన సంఘల ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో పక్క రాష్ట్రాల నుంచి డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు సరఫరా అవుతున్నాయని, జిల్లాలో విద్యార్థులు, యువత డ్రగ్స్ కు బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రధానంగా రైల్వే స్టేషన్, బస్టాండ్ అడ్డలుగా మార్చుకొని కోట్ల రూపాయలు వ్యాపారం జరుగుతుందని, హాస్టల్ విద్యార్థులు కూడా వాటికి బానిసలు అవుతున్న పరిస్థితి జిల్లాలో నెలకొనడం చాలా బాధాకరమన్నారు. పండుగల నేపథ్యంలో విపరీతంగా డ్రగ్స్ సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుపుతూ దీనిని అరికట్టేందుకు రాత్రి వేళల్లో పికెటింగ్ పెంచాలని, జిల్లా సరి హద్దులలో తనిఖీలు విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు బండమీద నర్సయ్య, పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు నిఖిల్, పివైఎల్ జిల్లా నాయకులు భాస్కర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గదిలోకి చేరిన వర్షపు నీరు

### - అవస్థలు పడ్డ విద్యార్థులు

### - పాఠశాలను పరిశీలించిన పిఆర్ డి ఈ ఎంపీడీవో

చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త





చంద్రుగొండ మండలం తిప్పనపల్లి ముస్లిం కాలనీలోని ప్రాథమిక పాఠశాలలోకి బుధవారం కురిసిన భారీ వర్షానికి పాఠశాలలో వర్షపు నీరు రెండు అడుగుల మేర చేరింది. దీంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు పాఠశాలలో మొత్తం 40 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పాఠశాలలో వర్షం నీరు చేరాయని హెచ్ఎం శ్రీలత మండల విద్యాశాఖ అధికారికి సత్యనారాయణకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశారు. వర్షపు నీటిలో మునిగి ఉన్న పాఠశాలను చూసిన తల్లిదండ్రులు ప్రభుత్వ తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ తమ పిల్లలను ఇళ్లకు తీసుకుని వెళ్లారు. విషయం తెలుసుకున్న పి ఆర్ డి ఈ సైదుల్ రెడ్డి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, పాఠశాలకు చేరుకొని పరిశీలించారు. పాఠశాల ఫ్లోరింగ్ రెండు అడుగుల మేర లోతుగా ఉండటంతో వర్షం నీరు ఆగాయని వర్షాలు తగ్గగానే ఫ్లోరింగ్ పగలగొట్టి రెండు అడుగులు పెంచి ఫ్లోరింగ్ పనులు చేపడతామన్నారు.

## పోచంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటిన డాక్టర్స్..

టైమ్స్ అఫ్ వార్త-మెండోరా

పోచంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ధనం....పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రాకేష్. డాక్టర్ అశోక్. డాక్టర్ అనిల్ సిబ్బంది పూల మొక్కలు నాటినారు



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 08-08-2024



## ప్రభుత్వ కళాశాల మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించి జీవో తీసుకు వచ్చిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమలగిరిలో జూనియర్ కళాశాల కోసం గత 30 సంవత్సరాలుగా యువకులు,విద్యార్థులు నిరుద్యోగులు కలిసి ఎన్నో ఉద్యమాలు చేసిన గతంలో ఉన్న పాలకులు పట్టించుకోకుండా తిరుమలగిరిపై నిర్లక్ష్య వైఖరి అవలంబించారని ఆయన అన్నారు.తిరుమలగిరిలో కళాశాల లేకపోవడం మూలంగా దూరప్రాంతాలకు వెళ్లి నిరుపేద విద్యార్థులు ఖరీదైన చదువులను చదువుకోలేక మధ్యలోనే తమ చదువుకు స్వస్తి పలుకుతున్నారని అన్నారు.కానీ నేడు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీ నిలబెట్టుకొని ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు.ఎందరో నాయకులు తిరుమలగిరి అభివృద్ధికి ఆటంకం కలిగించిన నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రుల సహకారంతో తుంగతుర్తి శాసనసభ్యులు పట్టుబట్టి ఎన్నికల్లో వచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత దక్కిందని అన్నారు.ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన వైపు మొగ్గుచూపి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## అమ్మపాలు అమృతం-అమ్మపాలు దేవుడిచ్చిన వరం





టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

అమ్మ పాలు అమృతం-అమ్మ పాలు దేవుడిచ్చిన వరం. తల్లిపాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు సిడిపిఓ విద్య అధ్యక్షతన సీకేఎం వరంగల్ హాస్పటల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా సంక్షేమశాఖ అధికారి హైమావతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ పాల్గొని, ఆసుపత్రిలో పుట్టిన పిల్లలకు డ్రెస్సులు అందజేశారు. అనంతరం కలెక్టర్ తల్లులను మీ పిల్లలకు పాలు పట్టిస్తున్నారా..? అని కుశల ప్రశ్నలు వేస్తూ తప్పకుండా బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి. కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత కూడా చాలా అవసరమని, మీరు కూడా మంచి ఆహారము తీసుకోవాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బత్తిని రమాదేవి, వెంకటేశ్వరి, ఆశ, ఛాయా, కళ్యాణి, రమా, మాధవి లావణ్య, పద్మావతి, డిసి కార్తీక్, బిసి జోష్నా, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్ట్10న ఇందిరాపార్కు దగ్గర బిసిల సత్యాగ్రహ దీక్ష

### సమగ్ర కులజనగణన జరపాల్సిందే

### స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కమల్ పర్చాలి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్ష నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కుల జనగణన జరిపిస్తామని ఒకవైపు హామీ ఇస్తుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగణ చేయకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిస్తామంటూ తన ద్వంద వైఖరిని ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైందని బిసి సంఘాల నాయకులు ఆరోపించారు.సమగ్ర కులజనగణన జరిపి స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సర్కారు అనుసరిస్తున్న ద్వంద వైఖరికి నిరసిస్తూ ఆగస్ట్ 10న ఇందిరాపార్కు దగ్గర సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు బీసీ జనసభ జిల్లా నాయకులు ప్రకటించారు. బుధవారం జిల్లా కేంద్రంలో వివిధ బీసీ, కుల సంఘాలతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సమగ్ర కులజనగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా జిల్లా కేంద్రాల్లోనూ ఈనెల 20 వరకు సత్యాగ్రహ దీక్షలు చేపడతామని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి, వెంటనే సమగ్ర కుల జనగణన చేసి, స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, రిజర్వేషన్ల గురించి ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కామరెడ్డి డిక్లరేషన్ ను తుంగలో తొక్కి.. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కుట్రలు చేస్తున్నారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, ఎంపీ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వంద వైఖరిని జాతీయస్థాయిలో ఎండగడతామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలల దాటినా సమగ్ర కులజనగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపును ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా తమ పోరాటం కొనసాగుతుందని బీసీ జన సభ జిల్లా నాయకులుతెలిపారు. రేపటితో అసెంబ్లీ సమావేశాలు ముగుస్తున్న కుల జనస్గణన స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చ లేకపోవడం దురదృష్టకర సత్యాగ్రహ దీక్షలతో కాంగ్రెస్ పార్టీ సత్యంపై నిలబడాలని అన్నారు. కామారెడ్డి డిక్లేషరేషన్ లో ఇచ్చిన హామీకి కట్టుబడి లేకపోతే ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక అర్హత రేవంత్ రెడ్డికి లేదని ఉన్నారు. కుల జనగణన చేయనని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వనని చెప్పి.. తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ఆయన డిమాండ్ చేశారు. కుల అస్తిత్వం లేని ఓటర్ లిస్టు ద్వారా రిజర్వేషన్లను గుర్తిస్తామని చెప్పడం వెనుక కుట్ర దాగి ఉందని ఓటర్ లిస్టు ద్వారా రిజర్వేషన్ల ప్రక్రియను గుర్తించడం అసాధ్యమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ తోపాటు అన్ని హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆగస్టు 10న ఇందిరా పార్క్ దగ్గర జరగనున్న బీసీల సత్యాగ్రహ దీక్షను బీసీ కుల, బీసీ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుదవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ ఆద్వర్యంలో దర్నా నిర్వహించారు. అనంతరం ఎడపల్లి ఎమ్మార్వో దన్వాల్‌కు వినతి పత్రం అందజేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈదర్నా నిర్వహించినట్టు ఎడపల్లి నవీపేట్ మండలాల సంయుక్త కార్యదర్శి గుమ్ముల గంగాధర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రెట్టింపు చేసి ఇస్తామని, ఇండ్లు, స్థలం లేని వారందరికీ ఐదు లక్షలు ఇస్తామని అన్నారని ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూములు కట్టిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.కానీ ప్రస్తుతం అనేక షరతులు విధించారని రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాలేదని అన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఉపాధి హామీ పనులు కుటుంబంలో ఉన్న ప్రతి సభ్యుడికి 150 రోజులు పని కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని చెప్పారని అన్నారు. వాటిని వెంటనే అమలు చేయాలని, బీడీ కార్మికులకి ఎలాంటి షరతులు కటాఫ్ డేట్ లేకుండా 416 జీవనబృతి చెల్లించాలని,పోడు భూముల సాగుదారులందరికి పట్టాలిచ్చి రైతు భరోసా కల్పించి ఇవ్వాలని వినతి పత్రంలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాష రవి, శ్రీపతి మల్లేష్, కొండ లక్ష్మణ్,చింతల పోశెట్టి,రెంజల్ పోశెట్టి, కొంద్ర భూమయ్య,టి అబ్బయ్య ,వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



దేశానికి స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం లో భాగంగా ఆనాడు కోలకతాలోని టౌన్ నందు విదేశీ వస్త్ర బహిష్కరణ స్వదేశీ వస్త్ర ధారణ అని నినాదాన్ని అందించిన రోజైనా ఆగస్టు 7 వ తారీఖున భారత ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవం గా ప్రకటించింది. ఆ సందర్భం పురస్కరించుకుని మండల చేనేత కళాకారుల సంఘం ఆధ్వర్యం లో స్థానిక క్రాస్ రోడ్ నందు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోనీ వివిధ గ్రామాల నుండి చేనేత సంఘం నాయకులు, కళాకారులు, పద్మశాలి సంఘాల అధ్యక్షులు,నాయకులు,సభ్యులు భారీగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భముగా జిల్లా చేనేత నాయకులు, బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి వంగరి బ్రహ్మం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగానికి,కార్మికుల సంక్షేమం కోసం ఉన్న పథకాలను అమలు చేసి కొత్త పథకాలు రూపొందించి చేనేత పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. కార్మికులకు ఆర్థిక పరిపుష్టి కలిగించే నేతన్నకు చేయూత,యార్న్ కొనుగోలుకు సహకరించే చేనేత ,మరణ అనంతరం కుటుంబానికి భరోసా కలింగిచే చేనేత భీమా లాంటి పథకాలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా సంఘ సీనియర్ నాయకులు మహేశ్వరం జయచందర్ మాట్లాడుతూ చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని,సంఘాల వద్ద పేరుకుపోయిన వస్త్రాన్ని కొనుగోలు చేసి కార్మికులకు భరోసా కల్పించి నూతన సభ్యత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి ప్రవీణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు తుమ్మ చంద్ర మౌళి రాజు,మాలీపురం పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు వంగరి పెద్ద సోమయ్య,వెలిశాల పద్మశాలి సంఘం అధ్యక్షులు పొన్నం సత్తయ్య, వెలిశాల ఉపాధ్యక్షులు పొన్న వెంకన్న, తిరుమలగిరి పట్టణ పద్మశాలి ముఖ్య నాయకులు వైట్ల మురళీ,సంఘం నాయకులు వంగరి సోమక్రిష్ణ, వెంగలి మధు, మద్దూరి వెంకటయ్య,మంచే అంబదాస్,మద్దూరి శేషగిరి, అక్కల ఉప్పలయ్య,రాపోలు కొండయ్య,వంగరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:



ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు విద్యతో పాటు, క్రీడల్లో రాణించాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు రూ.50,000వేల విలువగల స్పోర్ట్స్ యూనిఫాంలను అందజేశారు. ఆటలలో రాణించటానికి స్పోర్ట్స్ యూనిఫాం ఎంతో దోహద పడుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులకు, కుటుంబ ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులందరికీ యూనిఫాంలను పంపిణీ చేసినట్లు తెలిపారు. తాను చదువుకున్న పాఠశాలకు ఎంతో రుణపడి ఉన్నానని, తాను సంపాదించిన ఆస్తిలో కొంత భాగము సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డిని పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాంశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, లేతకుల మధుకర్ రెడ్డి, యాదవరెడ్డి, రవీందర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ ఈదరకంటి రవీందర్ రెడ్డి, అశోక్, పట్టాపురం బిక్షపతి, మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, సురేందర్ నాయక్, సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అన్నారం తండావాసులకు తప్పని తిప్పలు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ





ఎన్నో సంవత్సరాలుగా బ్రిడ్జి నిర్మాణం కొరకు ఎదురుచూస్తున్న అన్నారం తండావాసులకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టటం రాకపోకల సమస్య తీరుతుందని అనుకున్నారు కానీ బ్రిడ్జి పక్కన ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడంతో బుధవారం వచ్చిన వర్షానికి అప్రోచ్ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది మరలా రోడ్డు నిర్మాణం పూర్తి స్థాయిలో చేపట్టే వరకు మాకు ఈ సమస్యలు తప్పవని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రముఖ బిల్డర్ గంధం రాజు మనవరాలు నామకరణ మహోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ బిల్డర్, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు మనవరాలు నామకరణ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, టి. పి. సి. సి సభ్యులు గాలి బాలాజీ, గంధం కర్ణాకర్ నాయుడు, గంట శ్రీనివాస్ గౌడ్ గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, వనజ యువజన కాంగ్రెస్ నాయకులు రాజేష్, సుబ్బు తో ఈ శుభ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. కొప్పిశెట్టి దినేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూకట్పల్లి నియోజకవర్గం..

## నేడు మెగారక్తదాన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండల కేంద్రంలో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రక్తదాన శిబిరాన్న గంగల్ల రవీందర్ ముదిరాజ్ మిత్రబృందం సహకారంతో నిర్వహించడం జరుగుతుందని ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు లేకపోవడం వలన పేషెంట్లు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, డెంగ్యూ వ్యాధి తో చాలామంది చికిత్స పొందడం జరుగుతుందని, గర్భిణి స్త్రీలు, అనీమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం అత్యవసరంగా కావాల్సి ఉండడం జరిగిందని, వీరికోసమే రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, మండలంలో ఉన్న యువత రక్తదానానికి ముందుకు రావాలని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంస పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 94 92 87 400 6 నంబర్ కి సంప్రదించాలన్నారు.

## ఫైనల్ బౌట్‌కు ముందు వినేశ్ ఫొగట్‌పై అనర్హత వేటు

(మొదటి పేజీ తరువాయి)..

చేశారు. అనంతరం.. వినేశ్‌ను పోటీల నుంచి తప్పించారన్న వార్తను పంచుకోవడం అత్యంత బాధాకరం అని భారత ఒలింపిక్ సంఘం ప్రకటన విడుదల చేసింది. తర్వాత దేశవ్యాప్తంగా రాజకీయ, సినీ తదితర రంగాల్లోని ప్రముఖులు ఫొగట్‌కు సంఘీభావం ప్రకటించారు. 'వినేశ్.. చాంపియన్లకే చాంపియన్‌వి నువ్వు. దేశానికి నువ్వు గర్వకారణం. ప్రతి ఒక్కరికి స్ఫూర్తి. ఈ సమయంలో మేమంతా నీ వెంటే ఉన్నాం' అని ప్రధాని మోదీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. సాంకేతిక కారణాలతో వినేశ్‌ను తప్పించడం దురదృష్టకరం అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విచారం వ్యక్తం చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066